10-1-52

కథానిక

# తండ్రి - కొడుకూ

కె. జి. సత్యమూర్తి

విశ్వేశ్వరంగారు ఎలిమెంటరీ స్కూలు పంతులు. నలుగురిలో మప్పితంగా బ్రతికిన వాడు. విశ్వేశ్వరంగారి పెద్దబ్బాయి పేరు రామ్మూర్తి. రామ్మూర్తి గురించి నిన్న మొన్నటి వరకు మంచిగానే చెప్పుకునేవారు. "రామ్మూర్తి అంటే రామ్మూర్తి" అనేవారు. అనుభవాలతో తల నెరిసిన ఊళ్లో పెద్దలు, "పంతులుగారి అబ్బాయి రామ్మూర్తిని చూసి అయినా చెంపలు వాయించుకోండిరా" అని ఊళ్ళో రికాయంగా తిరిగే బడుద్ధాయిల్ని గద్దిస్తూ ఉండేవారు.

రామ్మూర్తిని విశ్వేశ్వరంగారు చాల చిన్న వయస్సులోనే తాను పనిచేసే ఎలిమెంటరీ స్కూల్లో చేర్చాడు. తరువాత ప్రక్క గ్రామంలోని హైస్కూలుకు పంపాడు. రామ్మూర్తి క్లాసు, క్లాసూ దాటాడు. అతని తెలివితేటలు చూచి 'పైకిరాగల కుర్రవాడు" అన్నారు మాస్టర్లు.

రామ్మూర్తి పదిహేనవఏట స్కూలు ఫైనలు గవర్నమెంటు పరీక్ష పాసయ్యాడు. పంతులు పనితో క్రుంగిపోయిన విశ్వేశ్వరం గారిలో జీవం పొంగినట్టయింది. ఈ ఉత్సాహం అతన్ని అక్కడితో ఆపలేదు. ఏమయినా సరే తన బిడ్డని పెద్ద చదువులకు పట్నం పంపాలనుకున్నాడు. తన కొడుకు పెద్దచదువు చదివితే, పెద్ద ఉద్యోగస్తుడయితే ఎంత బావుంటేది ఊహించుకున్నాడు. "నా కొడుకు అయితే స్కూళ్ల మీద పెద్ద యినస్పెక్టరే అవ్వాలి" అని కోరుకున్నాడు.

ఇంతవరకు రామ్మూర్తి విశ్వేశ్వరంగారి ముందు ఎప్పుడూ ఇలాగ మాట్లాడలేదు. స్కూలు ఫైనల్ రిజల్ట్సు వచ్చిన రోజున విశ్వేశ్వరంగారు అన్నారు "అబ్బాయీ రామ్మూర్తీ! ఇక ఏం చేద్దామనుకుంటున్నావ్" అని, "ఏదయినా పనిలో చేరతాను నాన్నా, మీకు సహాయంగా వుండొచ్చు" అన్నాడు రామ్మూర్తి. విశ్వేశ్వరంగారు నవ్వుకున్నాడు. "నాకు సహాయంగా ఉండాలని ఏదయినా పనిలో ప్రవేశిస్తావటరా" "అవును" అన్నాడు రామ్మూర్తి తలవంచుకొని. "ఏం, నీవు మోయవలసినంత భారం ఏమొచ్చిందని— నాకు గౌరవం తీసుకురావలని లేదురా?" అన్నారు విశ్వేశ్వరంగారు. ఏదో ఆశగా విశ్వేశ్వరంగారి వాడిపోయిన కళ్ళల్లో ఆశలు ప్రమిదలు వెలిగిస్తున్నాయి. "సరే, నాకుకూడా వీలుంటే చదువుకోవాలనే వుంది" అన్నాడు రామ్మూర్తి.

విశ్వేశ్వరంగారు రామ్మూర్తిని పట్నంలోని కాలేజీలో చేర్చాడు. రామ్మూర్తి హాస్టల్లో ఉంటున్నాడు. ఇక్కడ ఎవరికీ తేలికవుండదు. ఎవరి దోవన వారు తప్పుకు నడుస్తారు. రామ్మూర్తికి మొదటినుండీ భయంగానే వుంది. కాలేజీకి వెడుతున్నాడు, వస్తున్నాడు. మొదటి పరీక్షలు జరిగినవి. రామ్మూర్తికి మంచి మార్కులు వచ్చినయ్. కాని, ఇందుకని కాలేజీలో ఎవరికీ ఇతనివైపు గౌరవంగా చూడవలసిన అవుసరం కనిపించలేదు. తనతోనే చదువుతున్న ఆ పట్నం బడాచౌదరి కొడుకు కావలసినంత స్నేహం, అవసరం లేనంత గౌరవం విరివిగా పొందటం రామ్మూర్తి చూశాడు. "ఇదంతా రామ్మూర్తిలాంటివాళ్ళకో సంకేతం" అనుకున్నాడు.

విశ్వేశ్వరంగారు రామ్మూర్తిని కాలేజీలో చేర్చిన తరువాత తీరిక చేసికొనివచ్చి కొడుకును చూసి, వెళుతూ వుండేవాడు. రామ్మూర్తిలో వెనుకటి ఉత్సాహం లేకపోవటం విశ్వేశ్వరరావుగారిని కలవరపెట్టింది. విశ్వేశ్వరంగారు

18-7-52

ఏదో తగని భారం వీపున మోస్తున్నట్టు రామ్మూర్తి గమనించాడు. ఆ తగని భారం తానేనని రామ్మూర్తికి తెలుసు. రామ్మూర్తి పండుగ సెలవులకు ఇంటికి వస్తుండేవాడు. ఊళ్ళో పెద్దలు "పంతులు కొడుకు గట్టివాడు" అని అంటూనే వున్నారు. మొదటి సంవత్సరం గడిచింది. రెండవ సంవత్సరం అయింది. రామ్మూర్తి పరీక్షలో తప్పాడు. నిన్న మొన్నటి వరకు "రామ్మూర్తి అంటే రామ్మూర్తి" అన్నవారే, రామ్మూర్తి పరీక్షలో తప్పాడని తెలియగానే "మేము అనుకుంటూనే వున్నాం" అన్నారు. "ఇంతకంటె ఏమౌతుంది. పట్ణంలో తిరిగి చెడిపోయాడు" అన్నారు. "ఆలోచనలు ముదిరితే చదువు ఏడ్చినట్టే" అని నిర్ణయం చేశారు. రామ్మూర్తి ఏమీ మాట్లాడలేదు.

పరీక్షా ఫలితాలు వచ్చిన రోజున తండ్రీ కొడుకులు ఎదురుఎదురుగా నుంచున్నారు. తండ్రి "ఏమిటిది?" అన్నాడు గర్జిస్తో. ఈ గర్జనలో దీనమైన బాధ ఉంది. "నేను నీకోసం ఎంతో బాధపడ్డాను. నేను నీకు డబ్బుపంపేందుకు ఎంతో బాధపడ్డాను. వీపున ఎంతో బరువుతో నేలకు కరుచుకుపోతున్నా మొహం పైకెత్తి నీకేసి చూస్తో అంతభారాన్ని దిగమింగుతున్నాను" ఈ అర్థం రామ్మూర్తికి తెలియందికాదు విశ్వేశ్వరంగారు "ఏమిటిది" అని మళ్ళీ గర్జించాడు. రామూర్తి ఏమీ మాట్లాడకుండా నుంచున్నాడు. అతని బుర్రలో ఆలోచనలు తిరుగుతున్నాయి. "నీవుడబ్బుపంపావుగాని అవసరానికి తగినంత ఎప్పుడూపంపలేదు. చదుకునే వీలు సరిగ్గాలేనపుడు చదవటంకూడ నిజంగానే ప్రళయం అవుతుంది." విశ్వేశ్వరంగారికి ఈ విషయం తెలియనిదికాదు. కాని రామ్మూర్తి అతని ఆశలను భగ్నంచేశాడనేదే అతన్ని బాధిస్తోంది. ఈబాధముందు ఏ సత్యంకూడ కాలూని నుంచోలేదు. "తెలివితక్కువ వెధవా" అన్నారు విశ్వేశ్వరంగారు హుంకరిస్తూ. రామ్మూర్తి మాట్లాడలేదు. మాట్లాడకపోయేటప్పటికి విశ్వేశ్వరంగారు రెచ్చిపోయాడు. "నా పరువు మంటగలిపావు" అన్నాడు. కుర్రాడి చదువుకు తన పరువుకు ముడిపెట్టుకొని ఇంతకాలంనుంచి విశ్వేశ్వరంగారు గాలిపీలుస్తున్నాడు "ఈ రెండు సంవత్సరాలు నీకోసం చచ్చాను. నీకు చీమ కుట్టినట్టయినా లేదు" అన్నాడు తిడుతూ విశ్వేశ్వరంగారు.

విశ్వేశ్వరంగారి భార్య, తండ్రీకొడుకులు ఎదురుఎదురుగా నుంచోవటం చూచి కుమిలిపోయింది. "తండ్రీ కొడుకుల మధ్య తగాదా పెట్టిన ఈ పాడు చచ్చిన చదువు ఎందుకు పుట్టుకొచ్చిందిరాదేవుడా" అని తలకొట్టుకొంది. ఈ మాటలు వినగానే విశ్వేశ్వరంగారు స్వరం పెంచాడు. "డబ్బు పోయిందీ—శనీ పట్టింది. ఎందుకుపుట్టాడు వెధవపుటక. అంతా నాశనమయిపోతుంటే ఎంతనిర్లక్ష్యం" కుర్రవాణ్ణి చదువుకు పంపించటంలో చూపించిన ఉత్సాహంలాగే, అతడు తప్పినపుడు ఆయన చూపిన తొందరపాటుకుగూడ పద్ధతిలేదు.

రిజల్ట్సు వచ్చిన రాత్రి గడిచింది. ప్రొద్దుట ఊరంతా పాక్కి పోయింది, రామ్మూర్తి తండ్రితో దెబ్బలాడి హుటాయించాడని. ఇంటిల్లపాదీ ఏడ్చారు. "వాడిని చదువుకుపంపి మీరు స్తిమితపడిందిలేదు. వాడికున్న స్తిమితంకూడా చెడగొట్టారు." అని ఏడ్చింది విశ్వేశ్వరంగారి భార్య. విశ్వేశ్వరంకూడా బావురుమన్నాడు.

రోజులు గడుస్తున్నాయి. కొడుకు పత్తాలేదు. విశ్వేశ్వరంగారు చాలమారిపోయాడు. అతన్ని వృద్ధాప్యము ఆవరించింది. క్రిందకు చూస్తూ ఏదోగానదుస్తుండేవాడు. తనలోతాను గొణుక్కుంటూ వంగిన శరీరంతో స్కూలునుంచి ఇంటికి, ఇంటినుండి స్కూలుకు వెళుతుండేవాడు. ఆరోజు తాను కోప్పడుతూ ఉంటే రామ్మూర్తి కనపరచిన నిశ్శబ్దం - ఇదే అతన్ని విడువనిపగలా వెంటాడుతోంది. "కొడుకును చదివించాలని దురభిలాష పడ్డాను. నా అహంభావం నన్ను అణచివేస్తోందిరోజున" అనుకొన్నాడు. రోజులు గడుస్తున్నాయి. ఒక రోజు పోస్టు జవాను విశ్వేశ్వరం గారికి 35 రూపాయిలు మనియార్డరు తీసికొచ్చాడు. అందులో ఇలా వ్రాసివుంది, 'నమస్కారములు. ఇట్లు రామ్మూర్తి' రామ్మూర్తి ఉత్తరదేశంలో ఉద్యోగం చేస్తున్నాడు. మనియార్డరు ఫారములో ఒక ఫరమ్ చిరునామా ఉంది. డబ్బు తీసికొనేందుకు విశ్వేశ్వరంగారు వొణికిపో

18-7-52

ఏదో తగని భారం వీపున మోస్తున్నట్టు రామ్మూర్తి గమనించాడు. ఆ తగని భారం తానేనని రామ్మూర్తికి తెలుసు. రామ్మూర్తి పండుగ సెలవులకు ఇంటికి వస్తుండేవాడు. ఊళ్ళో పెద్దలు "పంతులుం కొడుకు గట్టివాడు" అని అంటూనే వున్నారు. మొదటి సంవత్సరం గడిచింది. రెండవ సంవత్సరం అయింది. రామ్మూర్తి పరీక్షలో తప్పాడు. నిన్న మొన్నటి వరకు "రామ్మూర్తి అంటే రామ్మూర్తి" అన్న వారే, రామ్మూర్తి పరీక్షలో తప్పాడని తెలియగానే "మేము అనుకుంటూనే వున్నాం" అన్నారు. "ఇంతకంటె ఏమౌతుంది. పట్ణంలో తిరిగి చెడిపోయాడు" అన్నారు. "ఆలోచనలు ముదిరితే చదువు ఏడ్చినట్టే" అని నిర్ణయం చేశారు. రామ్మూర్తి ఏమీ మాట్లాడలేదు.

పరీక్షా ఫలితాలు వచ్చిన రోజున తండ్రీ కొడుకులు ఎదురుఎదురుగా నుంచున్నారు. తండ్రి "ఏమిటిది?" అన్నాడు గర్జిస్తో. ఈ గర్జనలో దీనమైన బాధ ఉంది. "నేను నీకోసం ఎంతో బాధపడ్డాను. నేను నీకు డబ్బుపంపేందుకు ఎంతో బాధపడ్డాను. వీపున ఎంతో బరువుతో నేలకు కరుచుకుపోతున్నా మొహం పైకెత్తి నీకేసి చూస్తో అంతభారాన్నీ దిగమింగుతున్నాను" ఈ అర్థం రామ్మూర్తికి తెలియందికాదు విశ్వేశ్వరంగారు "ఏమిటిది" అని మళ్ళీ గర్జించాడు. రామూర్తి ఏమీ మాట్లాడకుండా నుంచున్నాడు. అతని బుర్రలో ఆలోచనలు తిరుగుతున్నాయి. "నీవుడబ్బుపంపావుగాని అవసరానికి తగినంత ఎప్పుడూ పంపలేదు. చదుకునే వీలు సరిగ్గాలేనపుడు చదవటంకూడ నిజంగానే ప్రళయం అవుతుంది." విశ్వేశ్వరంగారికి ఈ విషయం తెలియనిదికాదు. కాని రామ్మూర్తి అతని ఆశలను భగ్నంచేశాడనేదే అతన్ని బాధిస్తోంది. ఈబాధముందు ఏ సత్యంకూడ కాలూని నుంచోలేదు. "తెలివితక్కువ వెధవా" అన్నారు విశ్వేశ్వరంగారు హుంకరిస్తూ. రామ్మూర్తి మాట్లాడలేదు. మాట్లాడకపోయేటప్పటికి విశ్వేశ్వరంగారు రెచ్చిపోయాడు. "నా పరువు మంటగలిపావు" అన్నాడు. కుర్రాడి చదువుకు తన పరువుకు ముడిపెట్టుకొని ఇంతకాలంనుంచి విశ్వేశ్వరంగారు గాలిపీలుస్తున్నాడు "ఈ రెండు సంవత్సరాలు నీకోసం చచ్చాను. నీకు చీమ కుట్టినట్టయినా లేదు" అన్నాడు తిడుతూ విశ్వేశ్వరంగారు.

విశ్వేశ్వరంగారి భార్య, తండ్రీకొడుకులు ఎదురుఎదురుగా నుంచోవటం చూచి కుమిలిపోయింది. "తండ్రీ కొడుకుల మధ్య తగాదా పెట్టిన ఈ పాడు చచ్చిన చదువు ఎందుకు పుట్టుకొచ్చిందిరాదేవుడా" అని తలకొట్టుకొంది. ఈ మాటలు వినగానే విశ్వేశ్వరంగారు స్వరం పెంచాడు. "డబ్బు పోయింది—శనీ పట్టింది. ఎందుకుపుట్టాడు వెధవపుటక. అంతా నాశనమయిపోతుంటే ఎంతనిర్లక్ష్యం" కుర్రవాణ్ణి చదువుకు పంపించటంలో చూపించిన ఉత్సాహంలాగే, అతడు తప్పినపుడు ఆయన చూపిన తొందరపాటుకుగూడ పద్ధతిలేదు.

రిజల్ట్సు వచ్చిన రాత్రి గడిచింది. ప్రొద్దుట ఊరంతా పొక్కి పోయింది, రామ్మూర్తి తండ్రితో దెబ్బలాడి హుటాయించాడని. ఇంటిల్లపాదీ ఏడ్చారు. "వాడిని చదువుకుపంపి మీరు స్తిమితపడిందీలేదు. వాడికున్న స్తిమితంకూడా చెడగొట్టారు." అని ఏడ్చింది విశ్వేశ్వరంగారి భార్య. విశ్వేశ్వరంకూడా బావురుమన్నాడు.

రోజులు గడుస్తున్నాయి. కొడుకు పత్తాలేదు. విశ్వేశ్వరంగారు చాలమారిపోయాడు. అతన్ని వృద్ధాప్యము ఆవరించింది. క్రిందకు చూస్తూ ఏదోగానడుస్తుండేవాడు. తనలోతాను గొణుక్కొంటూ వంగిన శరీరంతో స్కూలునుంచి ఇంటికి, ఇంటినుండి స్కూలుకు వెళుతుండేవాడు. ఆరోజు తాను కోప్పడుతూ ఉంటే రామ్మూర్తి కనపరచిన నిశ్శబ్దం - ఇదే అతన్ని విడువనిపగలా వెంటాడుతోంది. "కొడుకును చదివించాలని దురభిలాష పడ్డాను. నా అహంభావం నన్ను అణచివేస్తోందిరోజున" అనుకొన్నాడు. రోజులు గడుస్తున్నాయి. ఒక రోజు పోస్టు జవాను విశ్వేశ్వరం గారికి 35 రూపాయిలు మనియార్డరు తీసికొచ్చాడు. అందులో ఇలావ్రాసివుంది, 'నమస్కారములు. ఇట్లు రామ్మూర్తి' రామ్మూర్తి ఉత్తరదేశంలో ఉద్యోగం చేస్తున్నాడు. మనియార్డరు ఫారములో ఒక ఫరమ్ చిరునామా ఉంది. డబ్బు తీసికొనేందుకు విశ్వేశ్వరంగారు వొణికిపో

ఇంటి వాకిట నిలబడి తలుపు తడుతూ, "చూశావా! నీ రామ్మూర్తి ఎంత చక్కగా చస్తున్నాడో" అనగలదని విశ్వేశ్వరంగారికి అనిపించింది. రైలు ఆగుతోంది. తిరిగి బయలుదేరుతోంది. "నేను పరీక్షల్లో ప్యాసయ్యానుగా చూశావా" అనగలడని అనిపించింది.

బండిలో ఎక్కవలసిన జనం ఎక్కుతున్నారు, దిగవలసిన జనం దిగుతున్నారు. ఒక మధ్యాహ్నం స్కూల్లో వుండగా రామ్మూర్తి మరణవార్త తనకు అందుతుందని భావించాడు. కాంతిలేని కళ్ళతో, పీలిక అయిన శరీరంతో, గాలి పీలుస్తుంటే కదిలే గొంతుకతో నిశ్శబ్దంగా నిలబడ్డ రామ్మూర్తి మళ్ళీ మళ్ళీ గుర్తొచ్చాడు. రైలు గుండెలు గుబులు కొనేలాగ చీకటిలో గావుకేకలు పెడుతున్నది. విశ్వేశ్వరంగారికి ఇంటిదాని మాట గుర్తొచ్చింది. "రామ్మూర్తీ మీ అమ్మ మాటయినా వినవురా? పోనీ మీ అమ్మ రమ్మంటుందిగా దాని మాటయినా విన్నావురా? మీ అమ్మ వొడిలోకి చేరటానికి నీకు అడ్డం వుండగల వాడెవడురా? చెప్పు. నీవే చెప్పు" అని ప్రశ్నించాడు. "అయితే నేనేనా నీకు అడ్డు!" సరిగ్గా ఈ నిర్ణయంతో విశ్వేశ్వరంగారు ఆలోచన వొదిలేశాడు. "తల్లికి కుమారునకు మధ్య అడ్డుగానుంచోమని ఇక యెవరూ నాకు నచ్చచెప్పలేరు" అనుకున్నాడు. చీకటిని చీల్చుకుంటూ ముందుకు పరిగెడుతున్న రైలు కొరివి దెయ్యంలాగ మండుతోంది. "అయితే నేనుమాత్రం నిన్ను శిక్షించలేననుకొన్నావురా పిచ్చి రామూ" అంటూ నెమ్మదిగా తలను రైలు కిటికీకి అనించాడు విశ్వేశ్వరంగారు. అనేక రోజుల తరువాత, చివరిసారిగా అతని పెదవులమీద చిరునవ్వు ఉబికి వెంటనే అణగిపోయింది. తెల్లవారింది. విశ్వేశ్వరంగారి ఊళ్ళో రైలు ఆగింది, మళ్ళీ కూసి వెళ్ళిపోయింది. కాలంలాగే పొగలు కక్కుతూ నిర్లక్ష్యంగా మరో సేషనుకు.

స్కెచ్

# సంఘంలో చీడపురుగులు

"కృష్ణానంద్"

డాక్టరు వెంకటరత్నం గుర్రబ్బండీ దిగి లోపలికి వచ్చాడు. వెనకాలే కాంపౌండరు మందులపెట్టె పుచ్చుకొని దిగాడు. అందరి హృదయాలు ఏదో ధైర్యంతో స్తిమితపడ్డాయి. అంతవరకు కళాహీనంగా అదుర్దాగా వున్న రాఘవయ్యకు కొంచెం మనిషి రూపు వచ్చింది.

చేతిలో స్టెతస్కోపు ఊపుకొంటూ, తెచ్చిపెట్టుకొన్న ఠీవి సడలకుండా టకటకమంటూ రోగి మంచందగ్గరకు వచ్చాడు. కుర్చీ ఒకటి తీసుకువచ్చి మంచం ప్రక్కనే వేశాడు రాఘవయ్య. సూటు నలగకుండా జాగ్రత్తగా కూర్చున్నాడు డాక్టరు వెంకటరత్నం. ఏ కదలికా లేకుండా పడివుంది లలిత. తెల్లగా పాలిపోయివుంది. రోగిని పరీక్షించాడు. కాంపౌండరుని ఇంజక్షనుకు అన్నీ సిద్ధంచెయ్యమన్నాడు. అందరూ శూన్యంగా చూస్తున్నారు ఈ లోకంతో సంబంధం లేనట్లు పడివున్న లలితకేసి.

ఇంజక్షనిచ్చాడు డాక్టరు వెంకటరత్నం. ఏ క్షణం ఎలా వుంటుందోనన్న భయంతో కుమిలిపోతున్న మనస్సులతో ఆదుర్దాగా చూస్తున్నారు. డాక్టరు గడియారం కేసి చూస్తూ కూర్చున్నాడు.

అయిదు నిముషాలు...

నాడి అందుకొంది. కదలిక కనపడింది. బరువెక్కిన హృదయాలు తేలికపడ్డాయి. బరువుగా గాలిని వదిలాడు డాక్టరు వెంకటరత్నం. నుదుటిమీద ఏర్పడ్డ చిరుచెమట బిందువుల్ని సున్నితంగా తుడుచుకొన్నాడు జేబురుమాలుతో. "ఇంక ఫరవాలేదు. కాస్సేపట్లో లేస్తుంది. కొంచెం బార్లీ వాటరివ్వండి." అని వసారాలోకి వచ్చాడు డాక్టర్. రాఘవయ్య స్తిమితపడ్డ హృదయంతో అనుసరించాడు.